ఈనాడు
epaper.eenadu.net

## మెట్రో రైలులో గుండె తరలింపు

ఈనాడు, హైదరాబాద్: ఓ రోగికి గుండె మార్పిడి చేసేందుకు ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి నుంచి జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి మెట్రోలో హృదయాన్ని శనివారం తరలించారు. సాయంత్రం 7.45 గంటలకు గుండె భద్రపరిచిన బాక్సుతో బయల్దేరిన వైద్యులు నాగోలు స్టేషన్‌లో రైలు ఎక్కి 8.20 గంటలకు జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద దిగారు. అక్కడినుంచి అంబులెన్సులో గ్రీన్ ఛానల్ ద్వారా అపోలో ఆసుపత్రికి చేర్చారు. 49 ఏళ్ల వ్యక్తి మెదడులో రక్తస్రావం కావడంతో ఈ నెల 3న కామినేని ఆసుపత్రిలో చేరారు. బ్రెయిన్‌డెడ్ కావడంతో అతడి కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకొచ్చారు. డయిలేటెడ్ కార్డియో మయోపతి సమస్యతో గుండె వైఫల్యం చెంది మృత్యువుతో పోరాడుతూ 44 ఏళ్ల వ్యక్తికి ఈ గుండెను అమర్చారు.



గుండెను ఉంచిన బాక్సుతో రైలులో వైద్య బృందం

Date : 09/03/2025
EditionName : GREATER HYDERABAD PageNo :